జ్ఞానం యొక్క పరిణామం

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

ఏస్పృష్ట్యాదిలోనో, కృతయుగారంభంలోనో మహర్షులు మానవులకు కావలసిన జ్ఞానమంతా కనిపెట్టారనీ, తరువాత వచ్చినవాళ్ళు అజ్ఞానాన్ని తెలుసుకోవటమూ, అర్థం చేసుకోవటమూ తప్ప చేయవలసిందేమీ లేదనీ సుశిక్షితుల వారుల నమ్మకం. ఇదే సర్వసాధారణంగా మూఢ విశ్వాసం.

ఆదిమానవులకు తెలిసిన శాస్త్ర విజ్ఞానం బహుకొద్ది. అయితే వారు అచ్చంగా శాస్త్రవిజ్ఞానాన్ని మాత్రమే ఆధారంగా చేసుకుని జీవించలేదు. అలా జీవించటం వారికి సాధ్యమయే విషయంకూడా కాదు. వారు తమకు గల కొద్ది జ్ఞానానికి అనేక విశ్వాసాలు జతచేశారు. ఈ విశ్వాసాలు అనేక విధాలైనవి. సృష్టి మానవుడు తల్లి ప్రకృతి వంటి పిల్లవాడు అన్నంటికీ తల్లిని ఎట్లా నమ్ముకుంటాడో, ఆదిమానవుడు ప్రకృతిని అట్లా నమ్ముకున్నాడు. తనకోసమే సూర్యుడు ప్రకాశిస్తున్నాడు. తనకోసమే చెట్లు ఫలాల నిస్తున్నాయి తనకోసమే నదులలో తియ్యని నీరు పారుతున్న- తనకోసమే భూమి రకరకాలైన పదార్థాలను దాచి ఉంచి !...

మానవుడు అదృశ్య శక్తులనుకూడా భావనచేశాడు తెలవని తేంపుగా తన కృషికి మించిన సౌఖ్యం లభించినప్పుడు యీ అదృశ్య శక్తులు తనకు అనుకూలంగా ఉన్నాయనీ, తన కృషి బోత్తిగా నిష్ఫలమైనప్పుడు ఆ శక్తులు తనమీద ఆగ్రహించాయనీ, వాటిని మంచి చేసుకోవాలనీ మానవుడు భావనచేశాడు మానవుడిలో ఇటువంటి విశ్వాసాలను ప్రేరేపించినది అతని భౌతికవాంఛలూ, కష్టసుఖాలూ మాత్రమే

మానవుడి భౌతికావసరాలు సంఘానికి దారితీశాయి ఆదిమ పుంజరాతి మలుకులుగల బరిసెలలో ఆహారం కోసం వేటాడినప్పుడుకూడా సమిష్టి కృషి ఉన్నది ఒక్క మనిషి ఒక జడల ఏనుగును ఎట్లా చంపగలడు? ఆహారాన్వేషణా, ఆత్మరక్షణా సంఘ కృషిగానే మొదటినుంచీ సాగింది. భౌతికావసరాలు మానవ సంఘాలను ఏర్పరచినట్లే, భౌతికవాంఛల నుంచి పుట్టుకు వచ్చి విశ్వాసాలు ఈ సంఘాలను గురించి వుండాయి ఇలాటి విశ్వాసాలు చేతోలిమతాలు పుట్టాయి

నాగరికత కొంత పరిణామంచెంది స్థాయీభావం పొందిన దశలో, వర్గవ్యవస్థ ఒక స్పష్టమైన ఆకారం ధరించింది సంఘంకోసం శ్రమించేవర్గం ఒకటీ, ఆ శ్రమ ఫలితాన్ని, కాలిమీద కాలువేసుకుని అనుభవించే సంపన్నవర్గం ఒకటీ వెలిశాయి. నాగరికత పరాకాష్ఠసోపానట్టు లనిపించింది. అటువంటి దశలో సంపన్న వర్గంలోనుంచి కొందరు మేధావులు పుట్టుకొచ్చి కొత్తరకం జ్ఞానాన్ని ఉత్పత్తి చెయ్యసాగారు. అది తత్వజ్ఞానం సృష్టియొక్క తత్వం ఎటువంటిది? దీనికి కారకు డెవరు? ప్రపంచంలో కనిపించే వివిధ పదార్థాలలో ఏకత్వం ఏమైనా ఉందా? జ్ఞానేంద్రియాలు ఎంతవరకు నమ్మదగినవి? కష్టసుఖాలు యథార్థమా, భ్రమా? ప్రాణం అంటే ఏమిటి? చావంటే ఏమిటి? పుణ్యపాపా లేమిటి? ఇటువంటివి కందలాది ప్రశ్నలకు ఈ మేధావులు సమాధానాలు అన్వేషించారు. ఎవరికి తోచిన సమాధానాలు వారు చెప్పారు. ఒకరు సమాధానాలను ఒకరు విరుక్కుంటారు. అనేక విషయాలనుగురించి వాదభేదాలు ఏర్పడ్డాయి. ఇండియా, చీనా, గ్రీసు మొదలైన దేశాలలో తత్వజ్ఞానం తలఎత్తింది.

దీనికీ, శాస్త్ర విజ్ఞానానికీ చాలా తేడా లున్నాయి. శాస్త్ర విజ్ఞానానికి "రుజువు" కావాలి. ప్రయోగాలు కావాలి. పరీక్షలు జరగాలి. తత్వజ్ఞానానికి మేధస్సే ప్రమాణం. మానవుని భావనాశక్తి ఈ జ్ఞానం సంపాదించటానికి సాధనం. అంతమాత్రాన మనం దీన్ని పుష్కలజ్ఞానం కింద కొట్టివెయ్యరాదు. ఆధునిక శాస్త్ర విజ్ఞానానికి ఈ తత్వజ్ఞానం బాగానే పని చేసింది. ఐన్‌స్టయిన్ మొదలైనవారు విశ్వం గురించి గతితర్కిత్యా కనిపెట్టిన సత్యాలను భారతీయ తాత్వికులు ఏనాడో చెప్పారు. 16వ శతాబ్దారంభంలో కోపర్నికస్ అనే పోలిష్ ఖగోళ శాస్త్రజ్ఞుడు కనిపెట్టిన విషయాలను రెండువేల ఏళ్ళక్రితంవైదిక పురోగాములుగా ఉన్న క్షత్రియులు, సముద్రయానమూ, వాణిజ్యమూ అభివృద్ధి అయిన సమ్మేళనంలో వైశ్యకులు ఎన్నో ప్రాముఖ్యానికి వచ్చినవీ ఎంతోమంది బ్రాహ్మణ, క్షత్రియ యువకులు వైశ్య కన్యలను పెళ్ళాడటానికి ఏవిధంగా ఆత్రంపడేవీ కథాసరిత్సాగరం చదివితే బోధపడుతుంది. ఇది కార్మికయుగం. ప్రజాయుగం. సాంకేతికత యుగంలో విప్లవపాత్ర నిర్వహించిన ధనికవర్గం ఏనాడో తిరోగమనపాత్ర వహించడ నారంభించింది. ఈ స్థితిలోనే ఈ వర్గం రెండు ప్రపంచ యుద్ధాలూ, అంతులేని చిల్లర యుద్ధాలూ తెచ్చిపెట్టింది. శాస్త్రపరిశోధనను, నిర్మాణ యంత్రాలనూమారణాస్త్రాల ఉత్పత్తికి వినియోగిస్తున్నది. అమెరికావంటి దేశంలో శాంతి ఉద్యమానికి ధనికవర్గం వ్యతిరేకించటానికి కారణాలు లేకపోలేదు. ఈ వర్గం తన స్వార్థాన్ని మారణాయుధాల ఉత్పత్తివైపే కేంద్రీకరించింది. శాశ్వత శాంతి నెలకొన్న సరుక్షణం ఈ ధనికవర్గం పరిస్థితి ఆర్థికంగా తారుమారవుతుంది.

దారిద్ర్యంలో రెండు దశలు

శాస్త్ర విజ్ఞానం గురించి ఈ విషయాలు జ్ఞాపకం ఉంచుకుంటే మన సమాజం యొక్క పురోభివృద్ధికి ఆ విజ్ఞానం ఏవిధంగా ఉపకరించేదీ అర్థం చేసుకోవచ్చు. దీనితోబాటు మూఢ విశ్వాసాలవల్ల నష్టాలను కూడా గుర్తించాలి. అజ్ఞానానికీ, మూఢ విశ్వాసాలకుగల తేడాను గురించి లోగడ తెలుసుకున్నాం. జ్ఞానం ఇంకా కలగని స్థితి అజ్ఞానం; ఉన్న జ్ఞానాన్ని తృణీకరించి దానికి వ్యతిరేకమైన విశ్వాసాలను ఆశ్రయించటం మూఢ విశ్వాసం. నాగరికతలో కూడా సరిగా ఇలాటి తేడాయే గల రెండుదశలున్నాయి; అవి దారిద్ర్యానికి సంబంధించినవి. కొన్నిరకాల సాధనాలనూ, పరికరాలనూ మనిషి ఉత్పత్తి చేసుకోలేకపోవటంవల్ల సమష్టిగా మనుషులందరూ అనుభవించే దారిద్ర్యం ఒక రకమైనది. రెండు శతాబ్దాల క్రితం జీవించిన మనుషులు రైళ్లూ, స్టీమ్లూ, విమానాలూ, రేడియోలూ లేని దశ గడపారు; కొద్ది దశాబ్దాలక్రితం మనుషులు పెనిసిలిన్ నయంచేయగల వ్యాధులతో చచ్చారు. అయితే ఈ రకం దారిద్ర్యం పురోగమనానికి అడ్డంరాలేదు. ఇంకో రకం దారిద్ర్యం ఉన్నది: ఒకవంక తిండి గింజలు పుచ్చిపోతుంటే, మరోవంక మనుషులు తిండికి చచ్చే దారిద్ర్యం; దుకాణాలలో వస్త్రాలు మురిగిపోతూంటే, ఇవికొనలేక పేదలు ఆర్థరిగంబరులుగా, చలికి వణుకుతూ జీవించే దారిద్ర్యం! ఈ దారిద్ర్యం అజ్ఞానం లాటిదికాదు, మూఢ విశ్వాసాల లాటిది. రెంటికీ ఏదో సంబంధం ఉంది. నేటి ప్రపంచంలో ప్రతి మనిషీ సుఖజీవనం గడపటానికి తగినంతగా సంపదను ఉత్పత్తిచేసే శాస్త్ర విజ్ఞానం ఉన్నది. కాని ఇంకా ప్రపంచంమీద రాతియుగం, మధ్యయుగం, బానిసయుగం, పెత్తందారీ యుగం ప్రపంచంలో అనేక ప్రాంతాలలో అమలులో ఉన్నాయి. ఏవో మూఢ విశ్వాసాలు చలామణీ అవుతూండటం మూలానే ఇది సాధ్యమవుతున్నది.

ఆ మూఢ విశ్వాసాలేవి? వాటిని నిరోధించటం ఎట్లాగు? ఈ విషయం ప్రతి బుద్ధిమంతుడూ లోతుగా ఆలోచించుకుని తేల్చుకోవాలి. ఇందుకుగాను గత చరిత్ర తడిమి, మానవుడి పురోగమనానికి శాస్త్ర విజ్ఞానం ఏవిధంగా తోడ్పడుతూ వచ్చిందీ తెలుసుకుందాం.

"అగ్రవర్ణాలు" వేదజ్ఞానాన్ని ఇతర వర్ణాలకు అందకుండా కట్టుదిట్టాలు చేశారు. అందుచేతనే కాబోలు వేదాలలో క్షత్రియ, నిమానాలూ, రేడియోలూ, అణువు బాంబులూ, హైడ్రోజన్ బాంబులూ మొదలైనవాటిని గురించి ఉన్నప్పటికీ మనం వాటిని పాశ్చాత్యుల ద్వారా తెలుసుకోవలసి వచ్చింది!

భారతీయ విజ్ఞానం నశించిందెందుకు?

వేదాల్లో ఇవన్నీ ఉన్నాయన్నది కేవలం కిట్టుకథ. కాని, పాశ్చాత్య దేశాలు దుర్భర స్థితిలో ఉన్న కాలంలో మన దేశం లో కొన్ని రకాల టెక్నిక్‌లూ, వైద్యం, రసాయనం మొదలైన కొన్ని శాస్త్రాలూ చాలా అభివృద్ధిలో ఉండేనమాట నిజం. కాని ఆ జ్ఞానాన్ని సాంఘిక దోపిడీకి వినియోగించటానికి ప్రయత్నించిన ఫలితంగా ఆ జ్ఞానం పూర్తిగా నశించింది. నశించగా మిగిలినదాన్ని విదేశీయులు విధ్వంసంచేశారు. శాస్త్ర జ్ఞానం సోమలిస్టు స్వభావం కలదని తెలుసుకోకపోవడంచేత మన పూర్వీకులు చాలా జ్ఞానాన్ని నశించిపోనిచ్చారనటానికి సందేహంలేదు.

ఇదేవిధంగా పాశ్చాత్య దేశాలలో కూడా కొత్త పరిశోధనలను రహస్యంగా ఉంచి, కొద్దిమంది లాభాలకు వినియోగించటమూ, పేటెంటులు కొని అణిచెయ్యటమూ, అణా ఖరీదుకు లభించవలసిన అవసరమైన మందులు అనేకరూపాయల ధరకు అమ్మి అందరికీ అందుబాటులోకి రాకుండా చెయ్యటమూ మొదలైన సాంఘిక అక్రమాలు వర్గవ్యవస్థలో మాత్రమే జరుగుతున్నాయి. అందుచేత, సోషలిస్టు వ్యవస్థ అంటే కేవలం అమెరికాకు మారణాయుధాల అమ్మకాల ద్వారా అంతులేని ధనం రాకుండా చెయ్యటం ఒకటేకాదు. సమస్త నాగరికతకూ ఆధారభూతమైన శాస్త్ర జ్ఞానం ప్రజల పరం చెయ్యటం కూడా అని మనం గ్రహించాలి.

వర్గవాదులు శాస్త్రజ్ఞులను ఈనాడు కమ్యూనిస్టులను వేటాడినట్లే, వేటాడారు. తేడా ఏమీలేదు. విశ్వం అపరిమితమైనదనీ, అనాదిగాఉంటున్నదనీ అన్నందుకు 1600 సంవత్సరంలో గియోర్డానో బ్రూనో అనే వాణ్ణి రోమ్‌లో మతోన్మాదులు విచారణ జరిపి సజీవదహన శిక్ష విధించారు ఏమంటే ఈ జ్ఞాని మత సంప్రదాయాలకు విరుద్ధంగా మాట్లాడాడు. పరిణామవాదం ప్రతిపాదించి బైబిల్‌లో "జెనెసిస్" అధ్యాయాన్ని అబద్ధం చేసినందుకు కూడా ఆనాటి మతోన్మాదులు డార్విన్‌ను తూర్పారబట్టారు. టీకాలు కనిపెట్టినందుకు జెన్నర్‌ను ప్రతిఘటించారు. బాధారహిత ప్రసవం భగవన్నిర్ణయానికి విరుద్ధమన్న వాళ్ళున్నారు!

సర్వసాధారణంగా శాస్త్రజ్ఞులు విప్లవవాదుల స్థితిలోనే ఉంటూ వచ్చారు. ఈ నాడు కూడా విప్లవవాదులలో, అభ్యుదయ పోరాటాలలో శాస్త్రజ్ఞులు విశేషంగా ఉండటం మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం.

దానికి తగ్గట్టే శాస్త్ర జ్ఞానం సాంఘిక స్వరూపంలో అడుగడుగునా విప్లవకరమైన మార్పులు తెస్తూవచ్చింది. ఎన్నోరకాలకొత్తఆయుధాలు, ఎన్నో కొత్త శక్తి సాధనాలు అమలులోకి వచ్చినప్పుడల్లా సంఘ స్వరూపంలో, సంఘ నాయకత్వంలో ఊహించని మార్పులు వచ్చాయి. ఏ పురాతన జంతువు ఎముకలనో గదులుగా ఉపయోగించి భుజబలంతో కొందరునాయకులుగా ఉంటున్న తొలిరోజుల్లో రాతి గొడ్డళ్ళతో, విల్లుబాణాలతో కనిపెట్టిన దుర్బలుడు అవతరించేవరకి ఆనాటి సంఘం నాయకత్వంలోనూ, ఆహార సేకరణ విధానాలలోనూ, వేటపరికరాల తయారీలోనూ ఎంతో గొప్పపరిణామం వచ్చిందో మనం సులువుగా ఊహించవచ్చు. కొన్నివేల ఏండ్లు ఏమార్పూ లేకుండా ఉండిన సమాజాలు కొత్త శాస్త్రజ్ఞానంతో కదిలి శరవేగంతో పరిగెత్తటం చరిత్రలో చాలాసార్లు జరిగింది. పురాతన సమాజాల మధ్య సంఘర్షణలు ఆరంభమైన తరుణంలో క్షత్రియ కులానికి ప్రాముఖ్యం వచ్చి బ్రాహ్మణకులం వెనకపడింది. వేదకాలం గడిచి పురాణకాలం వచ్చేసరికి చరిత్రను గేటుబయటికొచ్చి జేబు తడిమి చూచుకున్నాడు. మూడురూపాయలు పదకొండణాలన్నర!

ఆ తరువాత మరో రెండు రూపాయల పావలా అర్థణా! మొత్తం ఆరు రూపాయలు. అరే! అతను ఆరు రూపాయల కోసమేనా ఆముసలిదాని గొంతు "నులిపేసింది?"

అబ్బే! అది కానేకాదు!

అసలు ఆ ముసలిదాన్ని అతను చంపాలని అనుకోలేదు. 'అనుకోలేదు' అని శేషప్ప మనస్సుకూడా అనుకున్నది.

భయంకరముగా వీస్తున్న గాలి మధ్యన అతనికి ఆ ముసలిదాని మొహముకూడా కన్పిస్తోంది. అతని కడుపు ఆకలితో దహించుకపోయింది. మూడురోజులు తిండీతిప్పలు లేకుండా తిరిగాడు. ముసలిది మూలన కూర్చొని డబ్బులు లెక్కించుకోడం చూచాడు. శేషప్ప దాని చేతులోనుంచి డబ్బులు లాక్కొని — "బసేయ్! ఆకలిగా వుంది! ఈ డబ్బు నీకు నేను రేపు తిరిగిచ్చేస్తాను! నే నెవరో తెలుసుగా- శేషప్పను!" అన్నాడు శేషప్ప.

"శేషప్పవానువ్వు? నిన్నెరక్కపోవడమేంటి? వట్లోవుండే దాదా (గుండా) పుకరూ? నువ్వు దాదా అయినాసరే, దాదాకు 'దాదా' అయినాసరే ఈ డబ్బు నీకిచ్చేదిలేదు!"

శేషప్ప గుండాగిరీలో చేనపట్టి నుంచి 'లేదు' అనేమాట అతని చెవిని పడ్డ పాపాన పోలేదు. ముసలిదాని వీపుమీద ఒక్కతన్ను తన్నాడు.

ముసలిది అరవటం సాగించింది! నానా రకాల తిట్లు తిట్టింది. చుట్టుపక్కలున్న మనుషులు పోగయ్యారు. ఈలోపలే ముసలిదాని ప్రాణాలు కాస్తా గుటుక్కుమన్నాయి.

అతను హోటల్లోకెళ్లి తృప్తిగా భోంచేశాడు. తిన్న తరువాతే చేతులారా ఒక కవ్వక్తిని ఖూనీ చేసిన విషయం గుర్తుకొచ్చింది!

ఖూనీ! ఖూనీ!! ఖూనీ చేయాలని అతనుకోలేదు. ఆకలిగావున్న మనిషి ఖూనీ ఎట్లా చేయగలుగుతాడు? అతను జడ్జీతో చెప్పాడు - 'అయ్యా! ఖూనీ చేసితిన్నగా హోటలు కెళ్ళాను! తృప్తిగా భోంచేశాను. అక్కడనుంచి పారిపోలేదు నేను! బయట పోగయిన జనంలో నుంచి వచ్చి ఇనస్పెక్టరు నన్ను పట్టుకున్నాడు...'

నిజంగా ముసలిది చచ్చిపోయిందా? మనిషి ఇంత చిన్న దెబ్బకే చనిపోవడమా? అతనికి నమ్మకం కలగలేదు. రెండుచేతులు చూచుకున్నాడు. గిలగిల కొట్టుకుంటున్న ముసలిది గుర్తుకొచ్చింది.

నిజంగా ఇలా జరిగినందుకు అతనికి చాలా విచారంవేసింది, కాని చేసేదేమిటి? ఆ ముసలిదాని ప్రాణం అంతతొందరగా పోతుందని అనుకోలేదు!.....

ఎవరో వచ్చేది? - వెనక్కు తిరిగి చూచాడు! టెలిగ్రాం జవాను!

ఎవరు చచ్చారబ్బా? చచ్చిపోయిన వాళ్ళమీద శేషప్పకు సానుభూతి కలిగింది. ఎవరయినా చచ్చిపోతేనే టెలిగ్రాములొస్తాయని అతని నమ్మకం! చిన్నప్పటి విషయమింకా అతనికింకా గుర్తున్నది! తండ్రి చనిపోయినట్టు టెలిగ్రాం వస్తే దాన్ని వరించుకోటానికి ఊరంతా తిరిగాడు! చివరకు ఎక్కడో దానికర్థం తెలుసుకున్నాడు!

చావుక్కూడా అర్థం తెలుసుకోవాలన్నమాట! పైగా ఆ విషయం విడమరచి చెప్పిన వ్యక్తికి డబ్బులు కూడా దర్శించుకోవాల్సిరచ్చె!

డబ్బు చాలా విచిత్రమైన వస్తువు. డబ్బుంటే ఎంత బావుంటుంది? ఏదో ఒకరోజు అతనుకూడా ధనవంతుడు కావచ్చు! ఏమో, ఎవరు చూచారు? బ్యాంకివాళ్ళ దగ్గర చాలా డబ్బుంటుంది. బ్యాంకివాళ్ళను దోచుకోవాలి!... అతను ఎడమచేతివైపు చూచుకున్నాడు! 'శెహ బాస్' అన్నట్లు మొహం పెట్టాడు దానివేపు చూచి!... ఎవరి జేబు కొట్టమంటే వాళ్ళ జేబు అతి చాకచక్యంగా కొట్ట గలడాయె మరి!

నిజంగా అతను ధనవంతుడయిపోతాడు. ఒక బంగళా తీసుకుంటాడు. ఒక కారుకూడా! నగరంలో వున్న తిండిలేని వాళ్ళందర్నీ పిలిచి ఆర్థర్ రోడ్‌మీద భోజనాలు పెట్టిస్తాడు.

టెలిగ్రాం జవాను దగ్గరించాడు. వచ్చి రావటంతోటే 'రాం రాం దాదా!' అన్నాడు అతను!

దాదా అతన్ని చూచాడు! అతను బాంగడా!

'ఏం భాయీ! కన్పించడం లేదేంటి?' అన్నాడు బాంగడా!

"అత్తగారింటికెళ్ళిరచ్చాను!"

"అత్తగారింటికా?... ఓహో!" బాంగడాకుఅర్థమైంది. అత్తగారిల్లంటే ఏంటో!

"అయితే భాయీ! కాంగ్రెసు వాళ్ళు జైళ్ళను పునరుద్ధరించారటగా? నిజమేనా?"

"ఆఁ! ఏదో ఉద్ధరించాయిలే! కాదని నేననను! తిండ తిప్పలు పెట్టారు! ఛాక్టరుచేత పరీక్ష చేయించారు. కప్పుకోటానికి కంబళిచ్చారు! ఇంకేం కావాలి?

'తిండిపెట్టారా?' బాంగడేఆశ్చర్య పడ్డాడు.

అవునుగాని రోజుకు మూడుసార్లు టీ కూడా ఇస్తారటగదా, నిజమేనా?' అని మళ్ళీ అడిగాడు!

బాంగడే ముసలి వాడయ్యాడు. టీ వుంటే ఆయనకింకేమీ అక్కర్లేదు. టీ వుంటే ఎన్ని టెలిగ్రాములయినా అందించి రాగలడు!

'మూడుసార్లు కాదుగాని- రెండు సార్లిచ్చేవారు! మనదగ్గర డబ్బుంటే ఇంకో రెండుమూడు సార్లు తెప్పించుకోవచ్చు!'

'భలేగావుండే జైలు జీవితం!' బాంగడే శేషప్పను పొగిడాడు. జైలుకెళ్తే బావుంటుందని అతనూ అనుకున్నాడు! పోస్టాఫీసు ఉద్యోగంతో విసుగెసి పోయింది. ఉదయం సాయంత్రం ఒకటేసవారి! ఒకటే ఆకలి!! అప్పులు!!! ఇంట్లో పెళ్ళికి ఎదిగి వున్న కూతురు! కూతురు వంటిమీది చిరిగిపోయిన పీలికల్లాంటి బట్టలు!...

'ఒరేయ్ బాంగడేగా! నువ్వు బయటవుండి ఇన్ని బాధలు పడేకంటే జైల్లో కూర్చుంటే ఎంత మజాగా వుంటుంది?' కానిఅతనిమనస్సుఅతనికి ఎదురు తిరిగింది!

'అవునుగాని - అక్కడ కొట్టడం- గిట్టడం ఏమీ వుండదుగా?'

"అబ్బే అలాంటిదేమీలేదు. ఒకవేళ మనం పోలీసులు కొట్టారని చెబితే చాలు; వాళ్ళ ఉద్యోగాలు ఊడిపోతాయి. దాదాలను కొట్టవద్దని పోలీసు అధికారులకు కాంగ్రెసు నాళ్ళు ఒక తాఖీదు పంపించారట! ఎందుకంటే - మేమంతా కాంగ్రెసు పక్షాన - ఎన్నికల సమయంలో పని చేశాం. ప్రతిపక్షాలవాళ్ళ మీటింగులమీద రాళ్ళవర్షం కురిపించాం. సోషలిస్టుల్ని దెబ్బలు కొట్టాం! కమ్యూనిస్టుల్ని తరిమికొట్టాం." ఇంతాచెప్పి బాంగడీసు దగ్గరగా పిలిచి ఇంకో రహస్యం కూడా చెప్పాడు - 'ఆ పుణ్యంవల్లే ఇప్పుడు జైలునుంచి విడుదలై వచ్చాను! పాటిల్ బాబాజీ చాలా సహాయపడ్డాడు!'...

'వాహ్వా!' అన్నాడు బాంగడే!

'కానీ ఇంకో విషయం! జైళ్ళల్లో కూడా జనం ఎక్కువయ్యారు. ఏదో సుఖంగా నే వుంటుంది. కాని అక్కడఒక్కవస్తువు మాత్రం లభించదు!'

'ఏమిటి? బీడీ సిగిరెట్లా?'

'కాదయ్యా!'

'ఏంటిమరి...భంగా? గంజాయా?'

బాంగడే ఇట్లాగే ఏవో వరసగా నాలుగైదు పేర్లు చెప్పుకుంటూ పోయాడు. దాదా అన్నిటికీ 'ఉహు, అన్నాడు.

బాంగడే బుర్ర గీక్కుంటూ ఆలోచించాడు. ఏమీ తోచలేదు. చివరకు ఒక్కసారిగా అన్నాడు-'సారాయి!'

'కాదోయ్! చట్‌పట్!'

'చట్‌పట్ ఏంటి?' బాంగడే ఆలోచనలో పడ్డాడు.

బాంగడే 'చట్‌పట్' పేరు ఎప్పుడూ వినలేదు. ఏదో విలువైన వస్తువు అనుకున్నాడు. విలువైన వస్తువుల పేర్లు బాంగడే చాలా ఎరగడు.

'టిట్‌బిట్' అంటే ఏదయినా అటా ఏంటి?

'ఆఁ అదే!' దాదా మొహం అదోరకంగా పెట్టి దాని అర్థం చెప్పాడు!

ఆ మర్మం తెలుసుకున్న ముసలి బాంగడే కిక్కురుమనకుండా ముందుకు రెడుగులు వేశాడు!

'ఏమిటయ్యాయ బాంగడే! ఎవరిదా టెలిగ్రాం? ఏముంది దాంట్లో?' - వెనక్కు పిలిచాడు బాంగడేను!

'ఆఁ టెలిగ్రామా? చెప్పకూడదనుకో! కాని నీకు కనుక చెబుతున్నా! 'సూరజ్ నివాస్' సేఠ్‌ను ఎరుగుదువుగా? అతని కోడలు పారిపోయింది ఇంట్లోనుంచి! త్వరగా రమ్మని వుంది దీంట్లో!

శేషప్ప మొహం విప్పారింది.

టెలిగ్రాం జవానుముందుకు సాగిపోయాడు.

ఆ తరువాత శేషప్ప 'సూరజ్ నివాస్' పరిసర ప్రాంతాల్లో తచ్చాడుతూ బీడీలు కాల్చుకుంటూ కాలక్షేపం చేశాడు. రెండు మూడు గంటలు వేచివున్నాక ఒక నల్లటోపీ ధరించిన వ్యక్తి ఒకతను కోటు జేబులో చేతులు పెట్టుకుని బయటికొచ్చాడు. శేషప్ప అతన్ని అనుగమించాడు.

మాటుంగా జి. ఐ. పి. వర్క్‌షాప్ దగ్గర్లోవున్న వంతెన మీదుగా ఆ వ్యక్తి ఏదో ఆలోచించుకుంటూ వెళ్తున్నాడు. అట్లా వెళ్తున్న వ్యక్తిని వెనకనుంచి ఎవరివో ఉక్కు హస్తాలు అతని మెడ నులిపేశాయి. కుప్పగా కూలాడు - శేషప్ప చేతిలో!

శేషప్ప అతని కోటు జేబు వెదికాడు.

శేషప్ప అతన్ని బంతిలాగా ఎగరేసి వంతెనకిందికి తోసేశాడు. వెనక్కు తిరిగి చూడకుండానే దాదా ముందుకు సాగిపోయాడు!

♦ ♦ ♦

ఇప్పుడతను చాలా ధనవంతుడు.

కాని, కావడానికి ధనవంతుడే గాని ఏదో అంతా అయోమయంగా వుంది.

రెండో ట్రయిన్‌లో వచ్చి దాదర్‌లో దిగాడు.

ఇంత విశాలమైన పేటలో పరిచయమున్న మొహమే కన్పించలేదు. ఇవ్వాళ్ల తను చాలా సంతోషంగావున్నాడు; ఈ సంతోష సమయంలో డబ్బు విచ్చల విడిగా ఖర్చు చేయాలని సంకల్పించుకున్నాడు. కాని ఎక్కడికి వెళ్లాలో అతనికే అర్థంకావటంలేదు.

ఇన్ని రోజులనుంచి ఆర్థర్‌రోడ్ జైల్లో బందీగావుండి ఉపాయగా కాలం గడుపుదామని బయట కొచ్చేప్పటికి నాలుగువేపులా శూన్యంగా వుందే తప్ప—తన కేమీ కన్పించలేదు. చేతికి డబ్బు రావడంతోటే— కోరికలంటూ ఏవో అతనిలో ఉద్భవించడంలేదు— సినిమాలూ, సారాయమూ, ఇంకా... అవు నవును — అతనికి ఒకమ్మాయి కావాలి! చాలా మంచి అమ్మాయి, చాలా నిదానమైంది. 'చట్ పట్ టిట్!'

ఎదురుగా రెడీమేడ్ క్లాత్‌స్టోర్స్ కన్పిస్తోంది.

శేషప్ప క్లాత్ స్టోర్సునుంచి — సూట్ బూట్ మీద బయటికొచ్చాడు.

...గారి కోడలు పారిపోయిందటట! బాంగడే ఇంటికెళ్లి తన ఉద్యోగాన్ని తిట్టుకుంటూ వుండి వుండాలి! అతని కోడలుకూతుళ్లు ఆకలికి ఏడుస్తూ వుంటారు ... పెద్దది పెళ్ళికి పెరిగి వుంది! ... అబ్బా! జీవితాలు ఎంత దుర్భరంగా వున్నాయి—జైళ్ళకంటే హీనంగా వున్నాయి! — రోడ్డు మీద వెళ్తున్న టాక్సీని పిలిచి — 'రీగల్'కు పోనివ్వమన్నాడు. రీగల్ దగ్గర-అతనికి ఏదో ఒక 'టిట్ బిట్' లభించకపోదు! 'ఒరేయ్! శేషప్పా! ఏందజ్జా నువ్వు వెలిగిపోతున్నావోయ్?' అతని మనస్సు అతన్ని ప్రశంసిస్తోంది.

అతనికి అతనిమీదనే ఆశ్చర్యం వేస్తోంది.

అయితే ... ఈ రోడ్లన్నీ ఇంతే నిర్మానుష్యంగా వున్నాయేంటి?

తనుచేసిన పాపకార్యాలు ఒక్కొక్కటే అతనికి గుర్తుకు రాసాగాయి! ఏంటి?... ఎందుకు?... ఈ బాధలన్నీ ఎందుకు?... బాంగడే కడుపెందుకు నిండటంలేదు? ... అతని కూతురు పెళ్ళి చేయడమే? ... పస్తులుంటూ డెందుకు? ... అతనికి రేపు ఏదోకొంత డబ్బిచ్చి సాయపడాలి!

రీగల్ వచ్చేసింది.

ఒక కుర్రాడు టాక్సీ తలుపు తెరుస్తూ నమస్కారం చేసాడు. శేషప్ప వాడిచేతిలో ఇంతేచిల్లర పడేశాడు! మళ్ళీ వాడుచేయెత్తి నమస్కరించాడు.— 'ఏమండీ...ఏమండీ... సంకోచించాడు కుర్రాడు.

'కూర్చోయకండీ!' అన్నాడు మళ్ళీ కుర్రాడు, రహస్య భాషలో!

'టిట్ బిట్'?

'ఎవరుసార్ టిట్ బిట్!'

శేషప్ప కుర్రాడి వెంటనడిచాడు

♦ ♦ ♦

శేషప్ప ఆ అమ్మాయిని చూచాడు.

'ఎక్కడినుంచి వచ్చావు?'

'ఎక్కడనుంచా... అందరూవచ్చే చోటనుంచే వచ్చాను!'

'ఏయ్! తిన్నగా మాట్లాడు."

'ఇక్కడనుంచే!'

'ఈ కుర్రాడు అహ్మదాబాద్ నుంచి వచ్చావంటున్నాడే!'

'ఇక్కడనుంచే అక్కడికెళ్ళాను!'

"అంటే పారిపోయావన్నమాట!"

'ఊఁ-'

'ఎందుకు?'

'నా భర్త...'

'నీ భర్త చనిపోయాడా?'

'చనిపోయిన దాంట్లోనే జవు!'

'అయితే-నాభార్యగావుంటావా?'

'ఎందుకుండను? కూడూ గుడ్డా ఇస్తేసరి! అడేచాలు!'

'మాటుంగాలో నాకిల్లున్నది!'

'మాటుంగా మాత్రం రాను!'

'ఏం ఎందుకని? ... ఓహో - సూరజ్ నివాస్ సేఠ్ కోడలివి కాగుదా?'

'నీకెట్లా తెలుసు?...నామాట అతి దుష్టుడు. నా శీలాన్ని పాడుచేశాడు- వెధవగున్న...

'అట్లాగా? వాడి ప్రాణం తీసేశాలే నేను! జి. ఐ. పి. వంతెనమీద నుంచి కిందకు తోసేసి వచ్చాను!'

'నిజంగానా?'

'నిజం! అక్షరాలా నిజం!'

ఆ పిల్ల ఒక్కసారిగా శేషప్పను కౌగలించుకున్నది. ఆవిడ దృష్టిలో ఈ వ్యక్తి ఒక మహాపురుషుడికి మల్లే కన్పించాడు. సంఘం దృష్టిలో అతను ఖూనీకోరు, దగాకోరు! ఆవిడ విషయంలో మటుకు అవతార పురుషుడు. తన కోడలి శీలాన్ని పాడు చేసిన సేఠ్‌ను చంపి ఒక అసహాయ వనితకు చేయూత నిచ్చాడు.

ఈ అమ్మాయికోసం సూరజ్ నివాస్ సేఠ్ సంబంధీకులంతా గాలించారు. పిల్లతరపు వాళ్ళు తాఅక్కడా ఇక్కడా వెదికి టెలిగ్రాములు పంపించారు, కాని ఈ అమ్మాయి మాత్రం ఎవరి కంటా పడకుండా ఆ నాశనం నుంచి ఒక్కతారిగా శేషప్ప ఒళ్ళోకి ఊరికింది. తన సమస్త పాపాల్నీ, అపరాధాల్నీక్షమించవలసిందిగా అతన్ని కోరుకుంటోంది. కన్నీరు కారుస్తోంది.

"మాలతీ! ఎందుకీ ఏడ్పు?- శేషప్ప బొందిలో ప్రాణం వున్నంత వరకు నీ చేయి వదలడు; నీకు ఉన్నంతలో తిండీ, బట్టా యిచ్చి కాపాడతాడు! తెలిసిందా?"

"ఉన్నంతలో ఏంటి? బాగానే వున్నదిలే!

సూరజ్ నివాస్ మనదే కదా!... నా భర్త నిన్నేమీ అనడులే! నిన్ను చూచి ఇంకా సంతోషపడతాడు! నిజంగానే...

శేషప్ప నవ్వి ఊరుకున్నాడు. ఆ చీకటిలో అతని తెల్లటి పళ్ళు మెరిశాయి!

మాలతికూడా నవ్వింది. ఈ ఖూనీకోరు ఆశ్రయంలో ఆ విడకు నిశ్చింతగా జీవితం వెళ్ళిపోగలదనే నమ్మకం కలిగిపోయింది.

దగ్గర్లోనే నిల్చున్న కుర్రాడు నవ్వాడు!

—ఏమండీ! నే చెప్పలేదూ- 'టిట్ బిట్' అని?

శేషప్ప, ఆ టిట్ బిట్ కిల కిలమని నవ్వాడు.

నిడదవోలులో పుష్కరాల పన్ను

విధించరాదని నిడదవోలు రిక్షా డ్రైవర్ల సంఘం విజ్ఞప్తి

నిడదవోలు, మే 4

పశ్చిమ గోదావరిజిల్లా నిడదవోలు రిక్షా డ్రైవర్ల సంఘ సర్వసభ్య సమావేశం యీ నెల